


ఇఫ్తార్: 6.36
సహరి: 4.48


సదా మీసేవలో...
ఆంధ్రజ్యోతి
మీ సమస్యలు తెలపండి:
9985411169
ప్రకటనల కోసం
9553204015
ఆంధ్రజ్యోతి కాపీ కోసం
9701120019






## సంక్షిప్తం

### నేడు శ్రీకృష్ణాష్టమి

రాయదుర్గం:పట్టణంలోని వేణుగోపాల స్వామి దేవాలయంలో బుధవారం శ్రీ కృష్ణాష్టమి ఉత్సవాలను నిర్వహించనున్నట్టు వేణుగోపాలస్వామి భక్త మండలి తెలిపింది. పంచామృతాభిషేకం, అలంకరణ, సామూహిక విష్ణు సహస్రనామస్తోత్ర పారాయణం, రథోత్సవం నిర్వహిస్తామన్నారు. భక్తులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.

### రేపు పింఛన్ల పంపిణీ

ప్రభుత్వం పేదలకు అందిస్తున్న వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పింఛన్లను పట్ట ణంలో గురువారం పంపిణీ చేయనున్నట్టు మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ మూర్తి తెలిపారు. వైఎస్ ప్రథమ వర్ధంతి సందర్భంగా పంపిణీని 2వ తేదీకి వాయిదా వేసినట్టు ఆయన వివరించారు.

### 'రీ షెడ్యూల్ గడువు పెంచాలి'

రీ షెడ్యూల్ గడువును సెప్టెంబరు చివరి వరకు పొడిగించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకుడు ఎన్ నాగరాజు డిమాండ్ చేశారు. 2009 కరువు పరిస్థితుల సందర్భంగా బీమా కట్టిన ప్రతి రైతుకు పరిహారం ఇవ్వాలని ఆయన కోరారు. తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.

### మున్సిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్‌గా రామానాయక్

మున్సిపల్ కమిషనర్‌గా వున్న సత్యనారాయణమూర్తి మంగళవారం పదవీ విరమణ పొందడంతో ఇన్‌చార్జ్ బాధ్యతలను మున్సిపల్ డీఈ రామానాయక్‌కు అప్పగించారు. కొత్త కమిషనర్‌ను నియమించే వరకు ఆయనే బాధ్యతలను నిర్వర్తించనున్నారు.

### పదవీవిరమణ సందర్భంగా కమిషనర్‌కు సన్మానం

మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణమూర్తి మంగళవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు. చైర్మన్ గౌని ఉపేంద్రరెడ్డి మాట్లాడుతూ కమిషనర్ నిర్విరామంగా శ్రమించి శక్తి మేరకు మున్సిపాల్టీని అభివృద్ధి చేయడానికి కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పొంచి ఉన్న ప్రమాదం



ప్యాలెస్ రోడ్డులోని ట్రాన్స్‌ఫార్మర్



కణేకల్లులో కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్

ఆన్‌లైన్ ఫోకస్

నియోజకవర్గంలో విద్యుత్ శాఖ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. జనసంచారం వున్న ప్రాంతంలో బిగించిన ట్రాన్స్‌ఫార్మర్లు నిత్యం ప్రమాదాలను సూచిస్తున్నాయి. పాదచారులు, వాహనచోదకులు, ధ్యాస లేకుండా వేళుతున్నప్పుడు అనుకోకుండా ట్రాన్స్‌ఫార్మర్లను ఢీ కొట్టి మృత్యువాత పడేంత ప్రమాదకర సంకేతాలు అందిస్తున్నాయి. నిత్యం ప్రజలు వుండే ప్రాంతాల్లో కూడా ట్రాన్స్‌ఫార్మర్లకు ఎలాంటి కంచె ఏర్పాటు చేయకపోవడం ఆందోళన కలిగిస్తుంది. అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్టగా నిలిచిన ట్రాన్స్‌ఫార్మర్లు మనుషుల ప్రాణాలతో చెలగాట మాడుతున్నాయి. దీనిపై విద్యుత్ శాఖ స్పందిచకపోతే ప్రాణనష్టం తప్పని పరిస్థితిని సూచిస్తున్నాయి.

(ఆన్‌లైన్, రాయదుర్గం)



ఎంపీడీఓ కార్యాలయం వద్ద ప్రమాదాన్ని సూచిస్తున్న ట్రాన్స్‌ఫార్మర్



లక్ష్మీబజార్‌లో ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్

### కలుగోడు పాఠశాలను
## తనిఖీ చేసిన ప్రత్యేకాధికారి

గుమ్మఘట్ట, ఆగష్టు 31 (ఆన్‌లైన్) ః మండలంలోని కలుగోడు ప్రాథమికోన్నత పాఠశాలను మంగళవారం ప్రత్యేకాధికారి గోవిందనాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశాడు. అనంతరం పాఠశాలలో గదుల కొరత, విద్యుత్ సౌకర్యం, విద్యావంటీర్ల ఎంపిక తదితర అంశాలపై ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనారాయణతో చర్చించాడు. రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు ఉపాధ్యాయులు చొరవ చూపాలని సూచించారు. విద్యావలంటీర్లను రాజకీయాలకు తావివ్వకుండా రోష్టర్ పద్ధతిలో ఎంపిక చేయాలని తెలిపారు.

## 'విద్యార్థుల సమస్యలపై పోరాడుతూనే ఉంటాం'

ధర్మవరంఅర్బన్, ఆగస్టు31(ఆన్‌లైన్): విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పో రాడుతామని బీసీ విద్యార్థిసంఘం జిల్లా ఉపాధ్యక్షులు నరసింహులు, పట్టణ అధ్యక్షులు జి. ముఖేష్‌లు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో విలేఖరులతో మా ట్లాడుతూ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ఆదేశాల మేరకు విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 3వ తేదీన జిల్లావ్యాప్తంగా విద్యాసంస్థలు బంద్ చేయించి, ధర్నా చే పడుతున్నట్టు పేర్కొన్నారు. ఫీజ్ రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు ఇవ్వడంలో ప్రభుత్వం జాప్యం చేస్తోందన్నారు. ఈకార్యక్రమంలో బీసీ సంఘం పట్టణ ఉపాధ్యక్షులు మనోజ్‌కుమార్, ప్రధానకార్యదర్శి ఈశ్వరయ్య, కోశాధికారి ఆదినారాయణ, ప్రవీణ్ పాల్గొన్నారు.

### ఇందిరమ్మ కాలనీని
## పరిశీలించిన హౌసింగ్ డీఈ

గుమ్మఘట్ట, ఆగష్టు 31 (ఆన్‌లైన్) ః మండలంలోని గోనబావి ఇందిరమ్మ కాలనీని మంగళవారం హౌసింగ్ డీఈ సుబ్రహ్మణ్యం, ఏఈ జనార్ధన్‌బాబు పరిశీలించారు. నిర్మాణం అర్ధాంతరంగా ఆగిపోయిన ఇళ్లను గుర్తించి, వేగవంతంగా నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ప్రభుత్వం ఇటీవల ఇళ్లలేని వారికి కొత్తగా ఇళ్లు మంజూరు చేస్తోందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాలనీలో దాదాపు వంద ఇళ్లు నిర్మాణం పూర్తయినప్పటికీ విద్యుత్ సౌకర్యం, నీటి సౌకర్యం కల్పించలేదని అక్కడి లబ్ధిదారులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. త్వరలో చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.

## కౌమార విద్యపై వ్యాసరచన పోటీలు

**బుక్కపట్నం** : మండల కేంద్రంలోని డైట్ కళాశాలలో మంగళవారం డైట్ ప్రిన్సిపాల్ మునయ్య ఆధ్వర్యంలో కౌ మార విద్యపై విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. పోటీలకు జిల్లాలోని వివిధ ఉన్నతపాఠశాలల నుంచి 22 మంది విద్యార్థులు హాజరయ్యారు. నాటకీకరణ మొదటి బహుమతి కళ్యాణదుర్గం బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు, రెండవ బహుమతి బుక్కపట్నం బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు, వ్యాసరచనలో మొదటి బహుమతి బుక్కపట్నం ఉబేదుల్లా, రెండు ధర్మవరం శ్రీకాంత్, వక్తృత్వపు పోటీలలో మొదటిది బుక్కపట్నం వినిత, రెండో బహుమతిని బుక్కపట్నం ఉబేదుల్లా పొందారు.

### ఇంటర్వ్యూ Interview
## వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాం



శ్రీకాంత్‌రెడ్డి , వైద్యాధికారి, గుమ్మఘట్ట

ప్ర ః మండలంలో విషజ్వరాలు సోకి చాలా మంది మృత్యువాత పడుతున్నారు. వాటి నివారణకు మీరు తీసుకుంటున్న చర్యలేవి ?

జ ః గ్రామాల్లో జ్వరాలు అదుపు చేయడానికి ఆరోగ్య సిబ్బందిని అందుబాటులో వుంచాం. మురికివాడలు, డ్రైనేజీలు శుభ్రపరిచేందుకు సర్పంచులను ఆదేశించాం. దోమల నివారణకు ఫాంగింగ్, బ్లీచింగ్ పౌడర్, తెల్ల సున్నం చల్లిస్తున్నాం.

ప్ర ః ఆరోగ్య కార్యకర్తలు సక్రమంగా విధులు నిర్వహించడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మీరేమంటారు?

జ ః ఆరోగ్య కార్యకర్తలు తప్పక స్థానికంగా వుండి చికిత్సలు అందించాలి. అలా చేయని వారిపై రాత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

ప్ర ః **24** గంటల ఆస్పత్రిలో మెరుగైన వైద్య సేవలందించడంలేదని విమర్శలున్నాయి. మీ సమాధానం?

జ ః ఆస్పత్రిలో వైద్య సిబ్బంది కొరత వుంది. దీంతో మెరుగైన వైద్యం అందించలేకపోతున్నాం. ప్రతి సోమ, శుక్రవారాల్లో నేను కచ్చితంగా ఆస్పత్రిలో అందుబాటులో వుండి వైద్యసేవలందిస్తున్నాను.

ప్ర ః ప్రతి ఉపకేంద్రానికి రూ. 20 వేలు చొప్పున మంజూరయ్యాయి కదా. వాటిని వెచ్చించకుండా ఆరోగ్య కార్యకర్తలు నిర్లక్ష్యం వహిస్తున్నట్టు ఆరోపణలున్నాయి. మీ సమాధానం?

జ ః ఉపకేంద్రాలకు మంజూరు చేసిన నిధులను గ్రామాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించడానికి, ఫాంగింగ్, నీటి ట్యాంకుల శుభ్రతకు వెచ్చించాలి. అలా వెచ్చించకుండా నిర్లక్ష్యం చేసిన వారిపై విచారించి చర్యలు తీసుకుంటాం.

(ఆన్‌లైన్, గుమ్మఘట్ట)

### గ్యాస్ సమాచారం

01-09-10

**శ్రీదేవి ఇండేన్ గ్యాస్ , రాయదుర్గం**

ఫోన్ నెం ః 252110
వెయిటింగ్ ః 1723 మంది
స్టాక్ ః 300 సిలెండర్లు
పంపిణీ ః 20వ తేదీ బుకింగ్ చేసుకున్న వారికి

**శ్రీసుధీర్‌సాయి ఇండేన్‌గ్యాస్, కణేకల్లు**

ఫోన్ నెం ః 257055
వెయిటింగ్ ః 650 మంది
స్టాక్ ః50
పంపిణీ ః 25వ తేదీ బుకింగ్ చేసుకున్న వారికి

### మున్సిపల్ కార్యాలయానికి...
## విద్యుత్ సరఫరా నిలిపివేత

రాయదుర్గం: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయానికి మంగళవారం సాయంత్రం విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. విద్యుత్ బకాయిలకు సంబంధించి మున్సిపాల్టీ పరిధిలో రూ. 86 లక్షలు వుండ గా అందులో రూ. 11 లక్షల మేరకు చెల్లించడానికి డిమాండ్ విధించారు. అవి కూడా చెల్లించకపోవడంతో విద్యుత్ సరఫరా నిలిపివేసినట్టు ఆ శాఖాధికారులు తెలిపారు.

### మీ కోసం — గుమ్మఘట్ట పీహెచ్‌సీ పరిధిలోని ఆరోగ్య కార్యకర్తల ఫోన్ నెంబర్లు

| | | | |
|---|---|---|---|
| హెచ్ లక్ష్మి , తాళ్ళకెర | -9642928227 | సరస్వతి ,74 ఉడేగోళం | -9440598855 |
| రమేష్‌బాబు , పల్లేపల్లి | -9985641887 | రాజమ్మ , కలుగోడు | -9676098473 |
| ఎర్రిస్వామి , జుంజురాంపల్లి | -9490052536 | హెచ్ మల్లమ్మ ,75 వీరాపురం | -9618372471 |
| మంజుల , గోనబావి | -9573117752 | ఆదిలక్ష్మి , గొల్లపల్లి | -9160781894 |
| నారాయణస్వామి , గుమ్మఘట్ట | -9966540650 | చంద్రకళ , చదం | -9949672749 |
| వెంకటలక్ష్మి ,నేత్రపల్లి | -9866755451 | కొల్లమ్మ , బీఎన్ హళ్లి | -9393860737 |
| రామంజనమ్మ , భూపసముద్రం | -9010780953 | పార్వతి ,నాగిరెడ్డిపల్లి | -9391909082 |

### సినిమా గైడ్



**రాయదుర్గం**

మధు-ప్రిడేటర్స్
కేబీ ప్యాలెస్ - మహాయోధులు..
అజీజియా - డాన్‌శీను

**కణేకల్లు**

చిక్కణ్ణేశ్వర- సింహా